# పై నుండి వచ్చు జ్ఞానము

## Wisdom From Above

**వాక్యభాగము:** యాకోబు 3:13-18.

ఎ. **"ది ఎక్స్‌పాండెడ్ వైన్స్ ఎక్స్పోజిటరి డిక్షనరీ ఆఫ్ న్యూటెస్టమెంట్ వార్డ్స్"** నుండి మాటను ధ్యానించుట.

1. 13. వ. వచనము. జ్ఞానముగల (wise) గ్రీకు sophos. విశ్వాసులు ఆత్మీయ మరియు అనుభవ జ్ఞానముతో సంపన్నులైనారని వివరించు విశేషణం ఇది (రోమా 16:19 చూడు). జ్ఞానము sophia అను గ్రీకు మాట ద్వారా తర్జుమా చేయబడినది. దాని అర్థము, వస్తువుల నిజ స్వభావములోనికి అంతర్దృష్టి పెట్టుట.
2. 13. వ. వచనము. జ్ఞానముతో కూడిన ('endued with knowledge' KJV), లేక ('understanding' NIV), "epistamon" అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయ బడినవి. దాని అర్థం, సూక్ష్మ బుద్ధి మరియు అనుభవము కలిగియుండుట. అనగా నిపుణతగల జ్ఞానము కలిగి యున్నవాడు.
3. 13. వ. వచనము. జీవము ('life' NIV), లేక ('conversation' KJV), "anastr ophe" అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినవి. దాని అర్థం, ఒకని "జీవన విధానము" లేక ప్రవర్తన. మంచి జీవితము, ప్రయోజన కరమైన ప్రవర్తనతో సమానార్థం కలిగి ఉంది.
4. 13. వ. వచనము. సాత్వికము ('meekness' KJV), లేక ('humility' NIV), "prautes" అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినవి. తాపిన/పాదిగిన ఆత్మ యొక్క కృప, మరియు ముందు, ముఖ్యముగా దేవుని వైపు దాని అభ్యాసము. ఆత్మయందలి ఆ స్వభావముతో ఒకడు వాధించకుండ, అడ్డగించకుండ మనతో మంచిగా వ్యవహరిస్తూ అంగీ కరిస్తాడు.
5. 14. వ. వచనము. అతిశయించు ('boast' NIV), లేక ('glory not') "kauchomai" అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినవి. దీని అర్థం. "అధికముగా హెచ్చింప బడకుండుట," లేక "వ్యతిరేకమైన మహిమ" ఇతరుల గాయమును బట్టి 'మనం' (self) అతిశయింపకూడదు.
6. 15. వ. వచనము. ప్రకృతి సంబంధమైన ('natural' NIV) లేక ('sensual' KJV) గ్రీకు "psuchiko." ఆత్మ అనగా అతనికి సంబంధించిన వాటిన్నటితో "ఆదాము నందు"న్న వ్యక్తి అని అర్థం (ఇది ఆత్మ సంబంధమైన దానికి విరుద్ధము). (1 కొరింథీ. 2:14; 15:44 చూడు).
7. 16. వ. వచనము. వివాదము ('confusion' KJV) లేక ('disorder' NIV), గ్రీకు మాట "akatastasia." దాని అర్థం, క్రిందికి పంపుట, క్రమము లేని, అల్లరి, భ్రమణము మరియు అరాజకము కల స్థితి.
8. 17. వ. వచనము. ఈ వచనములో ఇంగ్లీషులో వరుసగా కనుగొనబడిన మాటలు: pure (పవిత్రమైనది), peaceable (సమాధానకరమైనది), for-bearing (మృదు వైనది), compliant (సులభముగా లోబడునది), full of mercy (కనికరముతోను) మరియు good fruits (మంచి ఫలముల తోను) నిండుకొనినది. రెండు తర్జుమాలలోని బేధాలు క్రిందివ్వబడినవి.
   a. The word forbearing is translated "considerate" (NIV) and "gentle" (KJV), The Greek word is "epieikes," It has two parts: *epi-* unto and *eikos*-likely. It denotes "seemly fitting," hence, equitable, fair, moderate-such as a person who is not insisting on the letter of the law.
   b. Compliant is translated "submissive" (NIV) and "easy to be entreated" (KJV). Compliant was translated from the Greek word "eupeithes." It means to obey, to be persuaded.

**బి. ఉపోద్ఘాతము:** మన వాక్య భాగములోని అంశము జ్ఞానము, అతి ప్రాముఖ్యముగా, "మనం పరలోక జ్ఞానాన్ని ప్రయోగిస్తున్నామో లేక భూ సంబంధ జ్ఞానాన్ని ప్రయోగిస్తున్నాయో మనకెలా తెలుస్తుంది?" దీనిని తెలిసికొనుటే మన పాఠము యొక్క ప్రధానగురి. ఇంతకు ముందు అనేక పాఠాలలో మనం దేవుని జ్ఞానం అనే అంశాన్ని చర్చించి యుండటం వలన, ఈ పాఠమునకు అవి ఉపోద్ఘాతముగా ఉపయోగపడ గలవు. అయినప్పటికి, గత పాఠపు ఉపోద్ఘాతమును పునర్విమర్శ చేయవచ్చును.దేవుని జ్ఞానము యొక్క సంపూర్ణ ధ్యానము కాలమునకు ముందు నిత్యత్వములో ప్రారంభించవలసినయున్నప్పటికి, యాకోబు ఇచ్చిన సమాచారముతో, ఆ సందర్భములో ఈపాఠం ఉంటుంది. అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక మొదటి నాలుగు అధ్యాయాలలో దేవుని జ్ఞానమునకు మరియు మనుష్య జ్ఞానమునకు మధ్య గొప్ప తేడాను తెలియజేశాడు. ప్రాముఖ్యమైన విషయం ఫలితాలు గమనించుట.

*పరిపూర్ణులైన వారి మధ్య జ్ఞానమును బోధించుచున్నాము, అది యీ లోక జ్ఞానము కాదు, నిర్థకులై పోవుచున్న యీ లోకాధికారుల జ్ఞానమును కాదు గాని* ***దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా*** *బోధించు చున్నాము; ఈ జ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన* ***మహిమ నిమిత్తము నియమించెను.*** *అది లోకాధికారులలో ఎవనికిని తెలియదు; అది వారికి- తెలిసియుండిన యెడల మహిమ స్వరూపియగు ప్రభువును సిలువవేయకపోయియుందురు. 1 కొరింథీ. 2:6-8*

**సి. పాఠము:** ఒక వ్యక్తి, అతడు లేక ఆమె తమ జీవితానుభవములకు సత్యమును ప్రయోగించగా వచ్చు క్రమశిక్షణ జ్ఞానము. జ్ఞానమును వేరే విధముగా కూడ నిర్వచించ వచ్చును. గాని ఈ నిర్వచనము మన పతనమునకు సరిగా సరిపోతుంది. క్రైస్తవులు మన జీవితానుభవాలకు ప్రయోగించు సత్యము దేవుని వాక్యము; అయినప్పటికి, "కేవలం దేవుని వాక్యము వినటం" చాలదని యాకోబు స్పష్టం చేశాడు. క్రైస్తవులు "నాటబడిన వాక్యమును విధేయతతో అంగీకరించాలి" (యాకోబు 1:21). మానవజాతిని దేవుడు సృజించిన పద్ధతిని వివరించు సూత్రములు, ఆజ్ఞలు, జీవనియమాలు అన్నీ దేవుని వాక్యములో పొందుపరచబడినవి. క్రొత్త నిబంధనలోని సూత్రములు విశ్వాసం ద్వారా అంగీకరించాలి; కాబట్టి, మన విశ్వాసము "ప్రయోగాత్మక విశ్వాసమని" మనమా లోచించాలి. అవి పనిచేస్తున్నవో లేవో మనము నిర్ణయించుకొనుటకు మన వ్యక్తిగత జీవితానుభవమునకు జీవిత సూత్రాలను ప్రయోగించవలసిన అవసరం ఉందని చెప్పవచ్చును. అవి పనిచేస్తాయని యేసు మనకు నమ్మిక కలిగించాడు; ఆ కారణం చేత, మన మొదటి విశ్వాసపు విషయం మన జీవితాల అభివృద్ధి కొరకు యేసునందు నమ్మికముంచటమే. ఆయన యందు విశ్వాసముంచిన యూదులను ఆయన ఇలా ఆక్షేపించాడు:

*కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో-మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు" యోహాను 8:31*

సాధారణ శ్రోతలకు అప్పుడు, ఇప్పుడు ఆయన ఆక్షేపణ:

*ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవుని వలన కలిగినదో, లేక నాయంతట నేను బోధించుచున్నానో, వాడు తెలిసికొనును యోహాను 7:17*

యేసు నజరేతు నుండి గలిలయకు వచ్చి, దేవుని రాజ్యపు సంస్కృతిలో నివసించి, అభివృద్ధి చెందిన జీవితాన్ని గూర్చి బోధించాడు. అప్పటి నుండి అన్ని తరములలోని ప్రజలు జీవిత సూత్రాలను గురించి ఆయన అధికారముతో ఎలా మాట్లాడుతున్నాడో విని ఆశ్చర్యపోతున్నారు (మత్తయి 7:29). ఆయన బోధలను మనస్తత్వ శాస్త్రజ్ఞులు, సామాజిక శాస్త్రజ్ఞులు, తత్త్వజ్ఞులు మరియు మనుష్య స్వభావ జ్ఞానులు కూడ వారి పనులకు మార్గదర్శకముగా వాడుకొన్నారు. యూదా నాయకులు, జీవితాన్ని గూర్చిన యేసు బోధలను అభినందిచలేదు గనుక, ఆయన సిలువ వేయబడ కుండునట్లు రోమీయులను సమ్మతింపజేయలేక పోయారు. దేవుని రాజ్యమును అర్థము చేసికొనుటకు వారికి సహాయపడునట్లు యేసు ఉపమానాలను ఉపయోగించాడు కాబట్టి ప్రజలు విన్నారు. వాస్తవానికి, నజరేయుడైన యేసు దేవుని కుమారుడా? వారిలో అనేకులు ఈ విషయంతో పోరాడారు, ఈ రోజున ప్రతి వ్యక్తి వ్యక్తిగతముగా అదే విషయముపై నిర్ణయిం తీసికొనవలెను.

యేసు తాను ఎవరినని చెప్పుకొన్నాడో దానిపై మనకు విశ్వాసం ఉందని, నిర్ణయం తీసికొనిన తరువాత, క్రైస్తవులు అంగీకరించవలసిన తరువాతి ఆక్షేపణ/సవాలు: మానవుల ఆత్మలన్ని (మన శత్రువుల ఆత్మలు కూడ) దేవుని స్వరూపములో రూపింప బడినవని నమ్ముట (యాకోబు 3:9). ఇప్పుడు "నేను" (self) అనుకుంటున్న మనలో ఉన్న ప్రతి యొక్క ఆత్మను గూర్చి మనం మాట్లాడుతాము. మన ఆత్మలు దేవునిదగ్గర నుండి వచ్చినవను ఆలోచనతో క్రీస్తునందలి అనేక మంది విశ్వాసులు ఇంకా పోరాడుతూ ఉండవచ్చును (హెబ్రీ. 12:9). ఈ సత్యముల యందలి విశ్వాస ము మరియు దేవుని కుమారుని బలి మనలను నిజంగా స్వతంత్రులనుగా చేస్తాయి. యేసు అను పేరు కలిగిన క్రీస్తు ద్వారా కృప, సత్యము రెండూ వచ్చాయి (యోహాను 1:17). ఇవి రెండు ప్రత్యేక తత్వాలు. మన ఆత్మలు దేవుని స్వరూపములో సృజింప బడ్డాయని, మరియు దేవుని దగ్గర నుండి వచ్చాయని మనకు విశ్వాసం లేనట్లయితే సిలువయందలి కృపకు విలువే ఉండదు (ఆది. 1:26).

అవును, మన పాపముల నుండి మరియు మన మరణ భయము నుండి కూడ కృప మరియు సత్యము రెండింటి యందలి విశ్వాసము మనలను స్వతంత్రు లను చేస్తుంది. దేవుని జ్ఞానమందలి విశ్వాసం కూడ "మానవ జ్ఞానం" నుండి మనలను స్వతంత్రులను చేస్తుంది. **ఈ పాఠములోని వాక్య భాగములోని సంగతి ఇది.** పిల్లలు పుట్టిన రోజు నుండే మానవ జ్ఞానముతో మోతమోగిస్తారు. ఎందుకంటె, వారి అనుకూల (passive) తర్ఫీతు యొక్క స్వభావమును బట్టి దేవుని వాక్యము నుండి దేవునిజ్ఞానం బోధిపంబడేవరకు అది అలా కొనసాగుతుంది. దురదృష్టవశాత్తు, ప్రపంచలోని ఏడువందల కోట్ల ప్రజలలో అధికశాతం ప్రజలకు వారి తలిదండ్రుల ద్వారా గాని, ఇరుగు పొరుగు వారి ద్వారా గాని-దేవుని జ్ఞానము బోధింపబడలేదు. ఈ ప్రజలు, జీవిత పరమార్థం కొరకు, వారి సొంత వెతుకులాటలో "గొప్ప విలువైన ముత్యము"ను కను గొనవలసిన అవసరం ఉంది. క్రైస్తవ గృహాలలో పిల్లలు కొంతవరకు లోక జ్ఞానమును కూడ నేర్చుకోవాలి ఎందుకంటె, క్రైస్తవులు ఇంకా దేవుని జ్ఞానమందలి మన విశ్వాసము లో ఎదుగుతున్నారు. కృప, సత్యము అను ఈ రెండు వేదాంతాలలో మన విశ్వాసము, మన జీవితములో ఎదుర్కొంటున్న వాటితో క్రమముగా పరీక్షింప బడాలి. మనం దేవుని జ్ఞానాన్ని అంగీకరిస్తాము కాని మనమింకా దానిలో లేము.

మన మెదుర్కొంటున్న ప్రతి సవాలు ద్వారా మన విశ్వాసం సంపూర్ణం చేయబడి నప్పుడు, అది మన క్రియలలో దానంతట అదే కనిపిస్తుంది (2:18). రెండవ అధ్యాయ ములో యాకోబు

మన కొరకు దీనిని చేశాడు. తరువాత బోధకుల అంశము మరియు వారి నియామకమును అంగీకరించిన తరువాత వారి గొప్ప తీర్పును గూర్చి పరిచయం చేశాడు. ఈ సందర్భములో, మన నాలుకను తప్పుగా ఉపయోగించు భయంకరమైన సంభాషణ ద్వారా మనము నడిపింపబడ్డాము. "మీలో జ్ఞాన వివేకములుగలవాడెవడు? (3:13) అను ఆరంభ వాక్యము ద్వారా మన వాక్య భాగములో ఇది అనుసరించి ఉంది.

సంఘ బైబిలు పాఠశాలలో బోధకుని ఎన్నుకొను ఉద్దేశం కొరకు దీనితో -సంఘ కూడిక ప్రారంభించుటకు ఈ అలంకారిక ప్రశ్న సరైన ప్రశ్నయై ఉంటుంది. మందను నడిపించుటకు అదనపు పెద్దను ఎన్ను కొనుటకు కూడిక జరిగినట్లయితే అడుగుటకు ఇది కచ్చితముగా సరైన ప్రశ్నే.

అతని ప్రశ్నకు జవాబు కనుగొనుటకు ఈ అలంకారిక ప్రశ్నను అనుసరించి వచ్చిన యాకోబు చెప్పిన మాట దైవిక నడిపింపు. జవాబు: "వాడు జ్ఞానముతో కూడిన సాత్వికము గలవాడై, తన యోగ్య ప్రవర్తన వలన తన క్రియలను కనుపరచవలెను" ఏర్పాటు చేయబడిన సూత్రము, సంఘ సభ్యుల ద్వారా చేయబడుటకు తగినంత సాధారణమైనది: నియమించు లేక నిర్ణయంచుటకు ముందే వ్యక్తి జీవితపు ఫలము యొక్క గుణాన్ని పరిశీలించాలి. మత్తయి 7:15-20లో యేసు ఈ సూత్రాన్ని మనం అబద్ధ బోధకులను గుర్తించుటకు సహాయంగా ఉండునట్లు ఏర్పాటు చేశాడు;"కాబట్టి, మీరు వారి ఫలము వలన వారిని తెలిసికొందురు" ఇది సంఘములో పెద్దలను పరి చారకులను ఎన్నుకొనుట కొరకు దైవిక సూత్రము (1 తిమోతి 3:1-13).

క్రీస్తు శరీరములో అన్నిపరిచర్యలు జరుగుటకు నాయకులను, బోధకులను ఉపాధ్యాయులను, మరియు సభ్యులను సంఘము ద్వారా ఎన్నుకొను వాడుకలో సాతానుకు అవకాశం ఇవ్వవచ్చును. ఈ వాక్యభాగము (వచనాలు 14-16)లో యాకోబు తన మనస్సులో దీనిని కలిగియుండవచ్చును. దృఢచిత్తం కలిగిన ప్రజలు నాయకత్వములో అభిప్రాయము కలిగియుండ కోరుకొంటారు. సంఘమైన ఆయన శరీరములో ప్రభువు యొక్క వివిధ పద్ధతులలో సేవ చేయుటకు దృఢచిత్తము కలిగిన క్రైస్తవులు విలువైన వారు (1 రోమా 12:3-8). సౌలు దృఢచిత్తం కలిగిన వ్యక్తి. యేసు అతనిని అపొస్తలుడైన పౌలుగా ఉపయోగించుకొనుటకు నిర్ణయించుకొన్నాడు. దృఢ చిత్తము కలిగిన ప్రజలు, తన దేహమునకు శిరస్సైన యేసుక్రీస్తునకు విధేయులుగా ఉండుటకు నేర్చు కోవలసిన అవసరం ఉంది. మరియు ఇతర సభ్యులకు సేవ చేయాలి (1 పేతురు 5:1-4).

దృఢచిత్తము కలిగినవారు, తరచుగా వారు అభివృద్ధి పరచుకొనిన సామర్థ్యాలను బట్టి గర్వించే అభిప్రాయం కలిగియుండవచ్చును (4:6, 7). గర్వముగలవారు బోధకులు, నాయకులుగా ఎన్నుకొనబడినప్పుడు, వారు కొన్ని సార్లు సంశయపడ వచ్చును (1 పేతురు 2:1). "స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియములో తేరిచూచు" అలవాటు గల క్రైస్తవులు-సంశయపడుటను గూర్చి విచారము గలవారై ఉంటారు (యాకోబు 1:25). అది మనలోనే ఆత్మ నాశన పాపమని క్రైస్తవులకు తెలుసు. ఎన్నుకొనబడిన వారిని బట్టి మనం ఓర్వలేక పోయినప్పుడు, మనలను మనం పరీక్షించుకోవాలి. మనం స్వార్థ పూరితంగా ఉన్నత స్థితిని కోరుకొంటున్నామా లేక క్రీస్తు శిష్యుల వలె కోరుకొంటున్నామా అని మనలను మనం ప్రశ్నించుకోవాలి. మనం నాయకత్వ స్థానమునకు తగిన వారమా కాదా అనేది ముఖ్యం కాదు. మనం ఎన్నుకొనబడవచ్చును కాని, ఎన్నుకొనబడలేదని తెలిసిన తరువాత-మన మిప్పుడు వ్యవహరించవలసిన విషయం దీని గురించి కాదు.

క్రైస్తవులు మనకు మనం జవాబివ్వవలసిన ప్రశ్నేమంటే, మనం నాయకత్వ పాత్రలో సేవచేయ కోరుకొన్నా, లేకపోయినా, స్వార్థపూరిత ఉన్నత స్థితిని కోరుటద్వారా నడిపింపబడ్డామా లేక ఆయన సంఘములో ప్రభువునకు సేవ చేయుటకు కోరుకొనుట వలన నడిపింపబడ్డామా? అని లూకా వ్రాసిన అపొస్తలుల కార్యముల వృత్తాంతము ద్వారా స్వార్థపూరిత కోర్కెతో ప్రోత్సాహింపబడిన సంఘసభ్యులు లూకా ద్వారా గమనించ బడ్డారు. (అపొ. కార్య. 5:1-11; 8:18-24). ధనము మరియు మహిమ కావాలన్నా ఉద్దేశముతో సభలలో చేరిన ప్రజల వలన ఆదిమ సంఘాలు రోగగ్రస్తమయ్యాయి (రోమా 16:17-19; 2 కొరింథీ. 2:17; యూదా 17-19).

కొరింథీ సంఘాలలో మరో రకమైన సమస్య ఉత్పన్నమైనది. మొదటి శతాబ్దములో యేసు నిర్మించిన మరియు ఇప్పుడు కూడ అలాంటి సంఘ నిర్మాణం ఉండాలని ఆయన కోరుకుంటున్న సంఘానికి ప్రపంచ వ్యాప్తముగా ఆ సమస్య నాశన కారకమైనది. ఒకడు "నేను పౌలువాడను," మరొకడు "నేను అపొల్లోవాడను," మరొకడు మరోలా, కొరింథీలోని క్రైస్తవులు చెప్పటం ప్రారంభించిన తరువాత ఆ రకమైన సమస్య అభివృద్ధి చెందింది (1 కొరింథీ. 1:12). ఈ సమాచారం పౌలుకు తెలుపబడిన తరువాత, పౌలు వెంటనే "దేవుని జ్ఞానము" "మనుష్య జ్ఞానము" పై సుదీర్ఘమైన గొప్ప ప్రసంగమును ఇచ్చాడు. కొందరు సంఘ సభ్యులు వారి జ్ఞానాన్ని బట్టి "అతిశయిస్తున్నారు." అయినా మిక్కిలి చెడ్డ విషయం ఏమంటే, దేవుడు తన జ్ఞానము నాధారము చేసికొని వారికేమి చేశాడో దానిని వారు పూర్తిగా ఎరుగనట్లు విడిచిపెట్టారు (1 కొరింథీ. 1:30, 31; 3:18-23). దయ చేసి కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాలను పునర్విమర్శచేయండి. కొరింథీ ప్రాంతములో మనుష్యుల యొక్క అతిశయము ఇతర సమస్యలకు అజ్యంపోసింది. అతిశయపడే వారిలో కొంతమంది మతాచార్యులుగా (clergy) వారికి వారు ఏర్పాటయ్యారు. మానవ జ్ఞానం ద్వారా అభివృద్ధి చెందిన సంఘాలలో ఇది తరచుగా కనిపిస్తుంది. ఆ గుంపులో తక్కువ రకానికి చెందిన ప్రజలను లౌకికులు (laity, ఇప్పుడు విశ్వాసులు అంటున్నారు) గా గుర్తించి, వారి కన్న వీరుగొప్ప వారమని చెప్పుకొంటున్నారు. క్రింది దృశ్యాన్ని అంగీకరించటం కష్టమైనప్పటికి, నేడు ఇలా జరగటం సర్వసాధారణమయ్యింది:

*మీరు వివేకులైయుండి సంతోషముతో అవివేకులను సహించుచున్నారు. ఒకడు మిమ్మును దాస్యమునకు లోబరచినను, ఒకడు మిమ్మును మ్రింగివేసినను, ఒకడు మిమ్మును వశపరచుకొనినను, ఒకడు తన్ను గొప్ప చేసికొనినను, ఒకడు ముఖము మీద మిమ్మును కొట్టినను మీరు సహించుచున్నారు. మేము బలహీనులమైయున్నట్టు అవమానముగా మాటలాడుచున్నాను 2 కొరింథీ. 11:19-21*

కొరింథులోని సంఘము పౌలు వివరించినట్లుగా ఒక వ్యక్తికి ఆర్థిక సహాయం చేసియుండ వచ్చును (1 కొరింథీ. 9:12). ప్రభువు సంఘాలుగా తమకు తాము ప్రచారం చేసికొంటున్న అనేక సంఘాలలో తమ్మును తాము "బోధకులుగా" గుర్తించుకొనిన ఏక రాజాధిపత్య కాపరులు, మాయ పాత్రలు అభివృద్ధి చేసికొన్నారు. దేవుని వాక్యాన్ని ప్రకటించే క్రైస్తవుడు బోధకుడు. బైబిలులో చెప్పినట్లుగా "ఆ బోధకులు" (the preachers) అని పేరు పెట్టబడిన బోధకులు లేరు.

యువకులు నాయకులగునట్లు ప్రేరేపించుటకు స్వకీయకోరిక గొప్ప ప్రోత్సాహం. ఈ విధమైన ప్రోత్సాహము లోక జ్ఞానము ప్రకారం ఉంటుంది. "ఇతడు జీవితంలో ఎక్కడా స్థిరపడలేకపోయాడు, అతని కొరకు అతనికి ఏ కోరికలు లేవు," అనే వ్యాఖ్యలు కొన్ని సార్లు మనం వింటూ ఉంటాము. క్రైస్తవ పురుషులు "మానవ జ్ఞానము"పై ఆధారపడి నాయకత్వం కోరుకొన్నట్లయితే, వారు కాప రులుగా సేవచేయకూడదు. ఈ ప్రోత్సాహం పూర్తిగా దైవ నియమానికి వ్యతిరేకం. దేవుని జ్ఞానమును బట్టి, పెద్దలు, కాపరులు గొఱ్ఱెలను పోషించినట్లు, సంఘ సభ్యులను నడిపించి పోసిస్తారు. యేసు ప్రధాన కాపరి. అయిన "పళ్ళెము, తువ్వాలు" (towel and wash basin) నాయకత్వ పద్ధతిని బోధించి, అభ్యసించాడు (యోహాను 13:1-5). నాయకత్వమును గూర్చి లోక జ్ఞాన పద్ధతి, "అగ్ర పీటము" వెదకుకొను వర్గానికి చెందుతుంది. వారు పీటము(seat) లో అధికారం/ శక్తి ఉందను కొంటారు (మార్కు 10:35-38). పళ్ళెము, తువ్వాలుపద్ధతి, ప్రేమవలన ప్రోత్సాహింపబడిన సేవలో శక్తి ఉన్నట్లు తెలిసికొంటుంది.

యాకోబు 3:14-16లో, యాకోబు ఏమి వివరించాడో అది సంఘమునకు వెలుపట దృశ్య ములో లోకము యొక్క స్పష్టమైన వర్ణన. దేవుడు సృజించిన లౌకిక ప్రపంచాన్ని మాత్రమే వారు ఆలోచించగలరు. దేవుని జ్ఞానము లేకుండ మానవజాతి ఆత్మీయ సంగతులను అర్థం చేసికొనలేదు. జ్ఞానులు, పండితులు మరియు తత్త్వజ్ఞులు, వారి సొంత జ్ఞానము ద్వారా దేవుని తెలిసికొనలేక పోయారు (1 కొరింథీ. 1:21). దేవుడు ఆత్మ (యోహాను 4:24). సంఘము "సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యము కాపాడు కొనుటలో" పోరాడుతుంది (ఎఫెసీ. 4:1). పెద్దలను, ఉపదేశకులను మరియు బోధకులను వారి కొరకు ఎన్నుకొను బాధ్యత, యేసు దేవుని కొరకు స్థాపించిన ఆదిమ సంఘముల యొక్క సభ్యులకు అప్పగించలేదు (అపొ. కార్య. 14:23). యేసు వారిని ఎన్నుకొన్నాడు, పరిశుద్ధాత్మ వారికి సహాయం చేశాడు (ఎఫెసీ. 4:11, 1 కొరింథీ. 12:1-11).

నేడు సంఘ సభ్యులు వారి కొరకు, కాపరులను, ఉపదేశకులను, బోధకులను మరియు ఇతర పద్ధతులలో సేవజేసే వారిని ఎన్నుకొనవచ్చును. సంఘము యొక్క పని తోటి సభ్యులను పరీక్షించటం. మనము వారి మనస్సు, హృదయం మరియు మనస్సాక్షి యొక్క స్థితిని చూడలేము కాబట్టి, మనం వారి క్రియలను ఆలోచించాలి. వారు వారికి దేనియందు విశ్వాసముందని చెప్ప కొంటారో అది వారి ప్రవర్తనలో కనిపిం చాలి. నిజమైన గొఱ్ఱెల కాపరివలె, అధ్యక్షపదవిని ఆశించు వారు ప్రజలను గూర్చి అర్థం చేసికొనవలెను (యాకోబు 3:13). దేవుని స్వరూపములో వారి ఆత్మలు రూపింపబడినవని వారు నమ్మాలి. దేవుడు తన పిల్లలుగా ఎదుగుటకు సృజించిన పద్ధతిలోనే ఎదుగుటకు, క్రొత్త నిబంధనలోని జీవనియమము స్వాతంత్ర్యము నిస్తుందని వారు అర్థం చేసికొనవలెను.

ఈ జీవిత సత్యాలను అర్థం చేసుకొని, వాటియందు విశ్వాసం కలిగియున్న క్రైస్తవులు అందరూ చూచునట్లు వారి క్రియల ద్వారా వారి విశ్వాసాన్ని ప్రదర్శిస్తారు. వీటిని మరియు ఇతర సత్యాలను వారు వారి జీవితాలకు అన్వయించుకొంటారు.ఇది దేవుని జ్ఞానము. ఎందుకంటె, అందరూ చూచునట్లు యేసునందు ఆయన సత్యాన్ని అందించాడు. "దేవుని జ్ఞానము నుండి వచ్చిన నమ్రతలో వారి క్రియలు చేయబడినవి "కాబట్టి, మంచి జీవితం కలిగిన వారిలో నుండి సంఘము వారి నాయకులను, ఉప దేశకులను, మరియు బోధకులను ఎన్నుకోవాలి. "నీతి ఫలము సమాధానము చేయు వారికి సమాధానమందు విత్తబడును" యాకోబు 3:18 అని చెప్పినట్లు, ఫలితం, సంఘ సభ్యులు సమాధానకర్తలు అవుతారు.

సంఘములోని సమాధానకర్తలు, "జ్యోతిర్మయుడగు తండ్రి"యైన దేవుని యందు విశ్వాసం కలిగియుంటారు. "క్రీస్తునందు" ఆయన మనకు శ్రేష్టమైన, సంపూర్ణ మైన వరములను ఇచ్చాడు (యాకోబు 1:17). ఈ వరములలో ఒకటి ఆయన జ్ఞానము. అది "మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధానకమైనది, మృదువైనది, సుల భముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్ష పాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది యాకోబు" 3:17.

**డి. వాక్య భాగపు ధ్యానము:**

1. 3:1-12లోని సూత్రములకు ఈ వాక్య భాగమునకు మధ్య ఉన్న సంబంధమును వివరించుము.
2. ఈ వాక్య భాగము (3:13-18) ఈ పత్రిక యొక్క గ్రహీతలు పెద్దలను ఎన్ను కొనుటలో వారికి కొన్ని సూచనలు అవసరమని ఎలా సలహా ఇస్తుంది?
3. మీలో జ్ఞాన వివేకములు కలవాడెవడు? అని 3:13లో యాకోబు ఏ ఉద్దేశము తో ప్రశ్నించాడు? 3:1లో బోధకులను గూర్చి అతని ప్రకటనకు దీనిని కలుపుము.

4. "అతిశయపడవద్దు, సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు" అని యాకోబు 14. వ. వచనములో చెప్పినప్పుడు, గ్రహీతలకు యాకోబు ఏమి చెబుతున్నాడు?
5. వ్యక్తిగత కారణాలతో నాయకత్వ పాత్రలను అన్యాయముగా ఆక్రమించుటకు ప్రయత్నించు కొందరు సభ్యులను గూర్చి, 13-16 వచనాలలోని సమాచారం సంఘము లేక సంఘములకు ఎలా సహాయంచేస్తుంది?
6. మన వాక్యభాగములో జ్ఞానము యొక్క రెండు ఆధారములను గూర్చి ఏమి చెప్పబడినది?
7. సంఘములో లోక జ్ఞానము దానికదే ఎలా తెలియజేయబడుతుంది? వ. 16.
8. 17. వ. వచనమును ఆలోచించుము: ఏ పరిస్థితులలో క్రైస్తవుడు ఆయన జ్ఞానము కొరకు దేవుని అడుగుతాడు?